# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

### Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

## మన ఊరు-మన చరిత్ర

**MY VILLAGE** : Musaldoddi **MANDAL** : K.T doddi **DISTRICT** : Jogulamba Gadwal

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

**&**

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | G. Pavan kumar | 20033024405520 | B.com (C.A) |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

SUPERVISOR D. RAMULU :

**Sri. J. Bikya Naik** :

(College Coordinator)

Sri. M H Nagabhushanam :

(Dist Coordinator)

PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

**Principal**

**Dr.D. Sreepathi Naidu,** M.A, B.Ed, Ph.D.,

## 1 భౌగోళిక నైసర్గిక స్వరూపం

### విస్తీర్ణం :-

2000 సం॥ రానికి అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ~~ఈ~~ ముసలదొడ్డి గ్రామ విస్తీర్ణం మొత్తం 600 ఎకరాలు ఇందులో 180 ఎకరాలు ప్రభుత్వ భూములు మరియు 300 ఎకరాలు పట్టా భూములు మరియు 120 ఎకరాలు గ్రామం విస్తరించి ఉన్నది. మా ప్రాంతానికి తూర్పున వెంకటపురం ఉన్నది. పడమరన కర్ణాటక ప్రాంతం ఉన్నది. ~~ఈ~~ ~~మా~~ ప్రాంతానికి మండలం కోటదొడ్డి గా ఉన్నది.

### i) జల వనరులు :-

ముసలదొడ్డి గ్రామానికి జలవనరులు తక్కువగా ఉన్నాయి. కేవలం వర్షపు నీరు ద్వారా మాత్రమే పంటలు పండించుకుంటారు. వర్షపు నీరు పడడం అనగా కుంటలు నిండి ఆ కుంటలనుంచి నీరు పంట పొలాలకు ఉపయోగించుకుంటారు.

## * కాలువలు :

మసల్ దొడ్డి గ్రామానికి ఇంతకు ముందు ఏలాంటి కాలువ లేవు. 2022 సంవత్సరం సమయంలో తెలంగాణ ప్రభుత్వం ఆధీనంలో ఈ కాలువను తవ్వడం జరిగింది. కాని ఈ కాల్వకు ఎలాంటి నీరును విడుదల చేయలేదు. నీరు పుష్కలంగా లేనందున ఈ గ్రామంలో ప్రజలకు చాలా ఇబ్బంది కరంగా ఉంది. గ్రామ ప్రజలకు పంటలు పండించడానికి కూడా ఇబ్బందికరంగా ఉంది.

## * బోర బావులు :

మా ఊరులో బోరులు మరియు బావులు ఎక్కువగా కనిపిస్తాయి. ప్రతి ఒక్క రైతుకి బోరు బావులు ఉంటాయి. బోరు లేని వారైతే వర్షకాల సమయంలో వర్షం పడడం ద్వారా బావులో నీరు ఇంకిపోతుంది. ఇంకిపోయిన తరువాత ఆ బావి ఊట కదలడం ద్వారా బావిలో నీరును ఉంటాయి. ఈ నీరును పంట పొలంలకి ఉపయోగిస్తారు. బోరు ద్వారా కూడా గ్రామ ప్రజలు ఎక్కువగా పంటలు పండించుకుంటున్నారు. ఈ బోరు బావుల ద్వారానే ప్రజలు పంటలు పండించుకొంటున్నారు. వారి జీవనోపాధిని కొనసాగిస్తున్నారు.

* కుంటలు :-

మా గ్రామంలో 4 రకాల కుంటలు ఉన్నాయి. ఇవి గ్రామానికి ఇరువైపుల ఉన్నాయి. వర్షాల సమయంలో వర్షాలు ఎక్కువగా పడడం ద్వారా ~~ఈ~~ కుంటలు నిండుతాయి. ~~ఈ కుంట~~ వర్షపు నీరు అన్ని ~~ఈ~~ కుంటలో నిలువ ఉంటాయి. ~~ఈ~~ కుంటల నీటిని చిన్న చిన్న కాలువల ద్వారా రైతులు పంటలకు నీటి ఉపయోగించుకుంటారు. చిన్న చిన్న చెక్ డ్యాంలు నీటిని కూడా వ్యవసాయం కోసం ఉపయోగించుకుంటారు. ~~ఈ~~ కుంటలలో ఒకటి గట్టు కుంట ~~ఈ~~ కుంటలో గొర్రెలు, పశువుల మేకలకు నీరు త్రాగడానికి ~~ఈ~~ కుంట ఉపయోగపడుతుంది. కొత్త బావి కుంట ఇది ఊరి పక్కన ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం ~~ఈ~~ కుంట నుంచి ఊరి ప్రజలు త్రాగు నీటిని తెచ్చుకొనే వారు. నాయక్ కుంట ~~ఈ~~ కుంటలు నిండడం వలన అన్ని వ్యవసాయ భూముల పంటలు పండుతాయి. ~~కి~~ ఇలా మా గ్రామంలో వర్షాకాలం సమయంలో పండించుకోవడానికి అవకాశం ఉంటుంది. వేసవి సమయంలో పంటలు పండించడానికి లేకపోవడంలో పండేటు తక్కువ మొత్తంలో పండిస్తారు.

ii) విశేషాలు :

మా గ్రామంలో రెండు గుట్టలు ఉన్నాయి. ఆ గుట్టలు రెండు ఎదురెదురు ఉన్నాయి. ఒక గుట్ట పేరు వచ్చేసి పరమేశ్వరుని గట్టు అంటారు. ఈ గట్టుకు ఈ పేరు ఎలా వచ్చిందంటే ఆ గుట్ట పైన పరమేశ్వరుడు తోడా శివలింగం వెలిసిదే ఉండడం వలన ఈ గట్టుకు పరమేశ్వరుని గట్టు అని పేరు వచ్చింది. మా ఊరి ప్రజలందరు వారి పొలాలో విత్తనాలు వేసే సమయంలో ఈ దేవుడిని కుంభం కాగులో ఈ దేవుడికి నైవేద్యం సమర్పిస్తారు మా ఊరి ప్రజలందరు వారి ఇంటి దేవునిగా పూజిస్తారు.

మరొక గట్టు పేరు వచ్చేసి కుర్మవాని గట్టు అంటారు. ప్రస్తుతం ఈ సగం కర్ణటకు మరియు సగం తెలంగాణకు విస్తరించి ఉన్నది. ఈ గట్టు ఈ పేరు ఎలా వచ్చిందంటే వర్షాకాల సమయంలో గొర్ల కాపరి వారందరు. ఈ గట్టు పైనెనే వారి గొర్లలను ఆపుకుంటారు. అందుకని ఈ గట్టు ఈ పేరు వచ్చింది. వర్ష కాల సమయంలో మా గ్రామం మరియు మా ప్రక్క గ్రామం వారందరు ఈ గట్టు పైనెనే వారి గొర్లను ఆప్పుకుంటారు. ఇలా ఎందుకు ఆపుకుంటారంటే వర్షకాల సమయంలో భూమి నీరు పారుతూ ఉంటుంది.

కాబట్టి గొర్రెకు వేట వేయడానికి అవకాశం ఉండదు. కాబట్టి అందరు గట్టు పైన వారి గొర్రెలను ఉపుకుంటూ ఆ గట్టు పైనే మేపుతూ వారు జీవనం కొనసాగిస్తున్నారు.

* మా గ్రామంలో బంజారు భూములు మరియు పోరంబోకు భూములు కూడా కలిగి ఉన్నవి. బంజారు మరియు పోరంబోకు భూముల విస్తీర్ణం పాకరాలు విస్తరించి ఉన్నాయి.

* వ్యవసాయంకి యోగ్యమైన భూములు కూడా మా గ్రామంలో ఉన్నాయి. ఎర్రమట్టి నేలలు బండు నేలలు ఇసుక నేలలు zero అనేక రకాల భూములు ఉన్నాయి. ఈ భూములలో చాలా రకాల పంటలను పండించడం వ్యవసాయం చేయడం జరుగుతున్నది.

* గ్రామ ఉమ్మడి భూములు మరొక విధంగా పొత్తుల భాగాలు అని అంటారు. ఈ భూములు తాత తండ్రి నుంచి అన్నదమ్ముల నుంచి వారసత్వంగా వచ్చిన భూములు మా గ్రామంలో ప్రతి కుటుంబంకు ఉమ్మడి భూములు ఉన్నాయి. ఈ భూమిలో భూమిలో విత్తనాలు వేసిన తరువాత పంట పొలాలకు నారును ఒకొక రోజు ఒకొక వంతు వేసుకొని పంట పొలాలకు నీరు పెడతారు. ఈ ఉమ్మడి భూములో అందరు ఒకేసారి పంటను వేస్తారు. ఎందుకంటే ఒకరు వేసిన తరువాత మరొకరి పోవడానికి దారి కాబట్టి

## 2) చారిత్రక అంశాలు :

**i) గ్రామం ఎప్పుడు ఏర్పడింది :** మా గ్రామం స్వాతంత్ర్యానికి పూర్వమే ఏర్పడినది. మా గ్రామం మొదటగా కర్ణాటక రాష్ట్రం రాయచూరు కలిసి ఉన్నది. కొన్ని సంవత్సరాల తరువాత గద్వాల మహబూబ్ నగర్ విభజించినప్పుడు మా గ్రామం తెలంగాణ ప్రాంతంలోకి విలీనం చేసారు. తెలంగాణాలోని చిట్టచివరి ప్రాంతం మరియు సరిహద్దు గ్రామం. మా గ్రామ భూములు మరియు కర్ణాటక భూములకు ~~మా గ్రామం~~ చిన్న ఒకటే గట్టు ఉన్నది.

**ii) ఆ ఊరికి ఆ పేరు రావటానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయా**

మా ఊరికి ముసల్ దొడ్డి అని పేరు రావడానికి కారణం ఏమిటంటే మొదటగా ముగ్గురు అన్నదమ్ముల్లు వచ్చి ఆ ప్రదేశంలో మూడు ఇళ్లను నిర్మించడం ద్వారా మరియు వారు పశుల దొడ్లను నిర్మించడం ద్వారా మొదట మూడు ఇళ్లు ఉన్న దొడ్డి అనే వారు కాలను గుణంగా ముసల్ దొడ్డి అనే పేరు మా గ్రామానికి వచ్చింది.

మా గ్రామం ఒక చిన్నగా ఉంటుంది. మొత్తం 50 ఇళ్లు 50 కుటుంబాలు మా గ్రామంలో ఉన్నాయి. మా గ్రామం చిన్నది ~~గా~~ కావున మా గ్రామానికి ప్రక్కన ఉన్న పాగుంట గ్రామానికి పంచాయితీగా కలపడం జరిగినది.

iii) ఊర్లో ఉన్న ఆలయాలు - వాటి ప్రాధానత

మా గ్రామం పాత ఊరుగా ఉన్నప్పుడు ఆ ఆంజనేయ స్వామి దేవస్థానం ఉండేది. పాత ఊరు విడిచి అందరు కొత్త ఊరులో ఇల్లు కట్టుకున్నందు వలన ఈ గుడి ఊరి చివరన ఉంది. ఈ ఆంజనేయ స్వామి గుడి ఇప్పుడు అంత పడిపోయింది. ఇక్కడ కేవలం విగ్రహం మాత్రమే ఉన్నది. వర్షాకాలం మొదట్లో ఈ గుడికి కుంభకాలుతో ప్రతి కుటుంబ సభ్యులు అందరూ కలసి నైవేద్యం పెడతారు.

మా గ్రామంలో పోలమ్మ అమ్మ ఆలయం ఉంది ~~ఉన్న~~ వరుణాక సమయంలో మా ఊరి ప్రజలందరు కలసి ఘనంగా పండుగా చేసుకుంటారు.

iv) గ్రామ ప్రజల జీవన విధానం ఎట్లా ఉండేది.

మా గ్రామంలో జీవన విధానం చాలా మెరుగ్గా ఉన్నది. ~~మా~~ గ్రామంలోని ప్రజలందరు ~~కూలి~~ వారి ఊరికే కూలి పనులకు పోవడం గ్రామంలో ప్రజలందరు ఒకరికొకరు ఉదుకొంటు వారి కాళ్ళపై నిలబడి వారు జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. అందరు వారి భూముల్లో పంటలు పండించుకొంటూ ఒకరిపై ఆధారపడకుండా జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు.

3) [illegible] :

i) ఏ ఏ పంటలు పండించేవాళ్ళు : మా గ్రామంలో వరి, పత్తి, జొన్న, మిరప మరియు మామిడి తోటలు ఉన్నాయి. ~~ఈ~~ వరి పంటను వానకాలం మాత్రమే ఎక్కువ వేస్తున్నారు. ఎండాకాలం తక్కువ మొత్తంలో ~~ఈ~~ వరి పంటను సాగు చేస్తున్నారు. పత్తి పంటను గ్రామంలో ప్రతి కుటుంబం వారు ~~ఈ~~ పత్తి పంటను సాగు చేస్తున్నారు. జొన్న పంటను కూడా మా గ్రామంలో పండిస్తారు. ఈ జొన్న పంటకు నీరు ~~ఎక్కువ~~ తక్కువ మొత్తములో అవసరం కాబట్టి ~~ఈ~~ పంటను కూడా సాగు చేస్తారు.

ii) ఏ రకమైన వృత్తులు కలవుండేవారు ఆ వృత్తులు ఇప్పటికి ఉన్నాయా :

మా గ్రామంలో కొన్ని సంవత్సరాల క్రితం కమ్మరి, ఎరుకలి వారు ఉండేవారు. కాని వారు ఇప్పుడు లేరు. వారు వారి జీవనం కోసం వేరే గ్రామానికి వలస వెళ్ళారు.

iii) విద్యుత్ సౌకర్యం లేని కాలంలో వ్యవసాయం ఎలా చేసేవారు :-

మా గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేని కాలంలో ఏవిధంగా వ్యవసాయం చేసేవారంటే? అది ఎలా అంటే బావిలో ఉన్న నీరు పంటపొలానికి అందడానికి ఎద్దుల తో గిరక వేసేవారంటా ఈ గిరక ద్వారా బావిలో నీరు బయటకు తోడేవారు దీనిని మరొక విధంగా చెప్పాలంటే మోట కొట్టే పద్ధతి అని అంటారు.

iv) పాడి పంటలు, గొర్రెలు, బర్రెలు ఆవుల కోళ్ళ పెంపకం ఎలా ఉండేది.

మా గ్రామంలో గొర్రెల మేకలు చాలా మంది పెంచుతున్నారు. బర్రెలను తక్కువగా ఉన్నాయి. ఆవులు అయితే ప్రతి ఒక్క కుటుంబంకి ఆవులు ఎద్దులు కలిగి ఉన్నారు. వ్యవసాయం చేసే వారికి ఎద్దులు చాలా ముఖ్యం కాబట్టి ప్రతి రైతు ఎద్దులను పెంచుతున్నారు.

v) పాఠశాలకు విద్యుత్ సౌకర్యం ఎప్పుడు వచ్చింది :-

మా ఊరి పాఠశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం 1999 సంవత్సరంలో 5 వ తరగతి దాకా పాఠశాలను నిర్మించారు. దీనికి విద్యుత్ సౌకర్యం కల్పించారు. మిగతా 6 7 తరగతుల కోసం పక్క గ్రామం పాయింటుకు పాఠశాలకు వెళ్ళేవారు.

viii) తోటలు వ్యవసాయం గ్రామంలో ప్రత్యేక విశేషాలు :

మా ఊరిలో మామిడి తోటలు ఎక్కువగా ఉన్నాయి. ఈ మామిడి తోటలకు నీరు తక్కువగా ఉన్నందు వలన డ్రిప్ బిందు సేద్యం పద్ధతిలో ఈ మామిడి తోటల పంటకు నీరు అందియడం జరుగుతున్నది.

x) గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పండుగలు ఉత్సవాలు

మా గ్రామంలో పెద్ద పండుగ అంటే దీపావళి ఈ పండగను చాలా బాగా చేస్తారు. మా ఊరి ప్రక్క గ్రామం పాగుంట వెంకటేశ్వర ఉత్సవాలు జరుగుతాయి. మా గ్రామ చుట్టు ప్రక్కల వారు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు. మా గ్రామం చుట్టు ప్రక్కల ఉన్న గ్రామ ప్రజలందరికి ఈ దీపావళిని పెద్ద పండుగగా భావిస్తారు.

xi) గ్రామీణ పారిశుద్ధ్య వ్యవస్థ అప్పుడు ఇప్పుడు

అప్పట్లో మా గ్రామ పారిశుద్ధ్యం ఎవరు పట్టించుకొనే-వారు కారు. గ్రామంలో పారిశుద్ధ్యం చెత్త చెదారం అక్కడే ఉన్నది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత స్వచ్ఛ భారత్ అనే విధానం ద్వారా గ్రామం చాల బాగుంది. పల్లె ప్రకృతి వనం అని మిషన్ భగీరథ చెట్లు నీరు ఇలా అనేక మా గ్రామంలో అభివృద్ధి చెందుతుంది.

## 4) సామాజిక అంశాలు :

### i) గ్రామంలో కులాల మధ్య మతాల మధ్య ఉండే అనుబంధాలు

మా గ్రామంలో అన్ని కులాల వారి అప్యాయంగా అనుబంధంలో వారి వరుసలతో అందరు కలిసి మెలిసి ఉంటారు. గ్రామంలో ఏ పండుగ గాని పెళ్లి గాని జరిగినప్పుడు అందరు కలిసి పండుగలు పెళ్లిలు జరుపుతారు. మా గ్రామంలో ఎలాంటి కుల వివక్షలు లేవు అందరు కలసి మెలసి జీవనం కొనసాగిస్తున్నారు.

**ii) రవాణా సౌకర్యం :-** మా గ్రామానికి రవాణా సౌకర్యం తక్కువ మా ఊరికి ఎలాంటి బస్సు సౌకర్యం లేదు. ఇప్పటికైన కూడా ఎలాంటి బస్సులు కూడా లేవు. ఊరిలో ఉన్న ఆటోల, ట్రాక్టర ద్వారా పండిన పంటను మార్కెట్ కు తీసు పోతున్నారు. మా ప్రాంతం వారు ఎక్కువగా కర్ణాటక ప్రాంతం అంటే రాయచూర మార్కెట్ కు పండిన ధాన్యాలను తీసు వెళుతున్నారు. మా ప్రాంతానికి రాయచూర ప్రాంతం చాలా దగ్గర కనుక రాయచూర మార్కెట్ కు వెళ్తాము.





